
www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 24 సెప్టెంబర్ 2025

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

అంతర్వేది పిఏసిఎస్ మహాజన సభ సమావేశం



పాల్గొన్న చైర్మన్ నాగరాజు తదితరులు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

అంతర్వేది దేవస్థానం గ్రామంలోగల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఛైర్మన్ రావూరి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా అన్ని విధాలా రైతులను ఆదుకోంటుందన్నారు. సంఘంలో కొత్త నంబర్లను చేర్చుకొనేందుకు చర్చించారు. సమావేశం లో పాల్గొన్న రైతులేదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో అంతర్వేది దేవస్థానం, గొంది సర్పంచ్లు కొండా జాన్ బాబు, దొండపాటి రవి, ఎంపిటిసి సభ్యుడు బైరా నాగరాజు, గొంది, అంతర్వేదిలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లు

- వెంకన్న ఆలయానికి యాత్రికులు పెరగడంతో
- వాడపల్లి అంతా రియల్ దందా
- సెంటు భూమి రూ.7 లక్షల నుంచి రూ.15 లక్షలు
- రైతులకు రూ.కోట్ల ఆశ చూపిస్తున్న వ్యాపారులు





వాడపల్లి వెళ్లే మార్గంలో అనాధికార లేఔట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రోజురోజుకి యాత్రికుల తాకిడి ఎక్కువ అవడంతో అతి తక్కువ సమయంలోనే ఈ ఆలయం అభివద్ధి చెందింది దీంతో శనివారం వచ్చిందంటే చాలు సుమారు 80 వేల వరకు స్వామివారిని దర్శించుకుంటున్నారు. నేపథ్యంలో వాడపల్లి గ్రామ పరిధిలోగల పంట పొలాలకు మంచి గిరాకీ పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాడపల్లిలో గెద్దల్లా వాలిపోయి రైతులకు రూ.కోట్లు ఆశ చూపించి. ఎకరం రూ.ఐదు కోట్ల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లు వేసి సెంటు భూమిని రూ.పది లక్షల నుంచి రూ.15 లక్షల వరకు అమ్ముతున్నారు. గత ఐదేళ్ల క్రితం వరకు ఇక్కడ ఎకరం భూమి రూ.50లక్షల లోపు పలికితే.. గత రెండేళ్లుగా ఈ ఆలయ సమీపంలోని భూముల ధర ఎకరం రూ.3 కోట్ల నుంచి ఏకంగా రూ.5 కోట్ల వరకు కూడా ఎగబాకింది. అవకాశం ఉన్న ప్రతి.భూమినీ రియల్ వ్యాపారులు కొనేస్తున్నారు. ముఖ్యంగా వాడపల్లి, ప్రాంతాల్లో వాడపల్లి క్షేత్రానికి వచ్చే ప్రధాన మార్గాల చెంత భూములపై వీళ్ళు కన్నేస్తున్నారు. రైతులకు వల వేసి ఎకరం ఏకంగా రూ.5 కోట్లు వరకూ కొనుగోలు చేస్తున్నారు. కొందరైతే ఆయా వెంచర్లలో రైతులను వాటాదారులుగా చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం మండలంలో ఎక్కడా భూములకు లేనంత విలువ వాడపల్లి వెంకన్న క్షేత్రం చుట్టూ ఏర్పడింది. భవిష్యత్ ప్లాన్ తో ఇక్కడ స్థలాల కొనుగోళ్లు అత్యధికంగా సాగుతున్నాయి. ప్రశాంతమైన జీవనం కోసం, భవిష్యత్తులో ఈ ప్రాంతం ఏడుకొండల వెంకన్న స్వామి తిరుమలను తలపించేలా అభివృద్ధి చెందుతుందన్న అంచనాలు ఉండడంతో.. ఇప్పటి నుంచే అనేకమంది యాత్రికులు, వ్యాపారులు ఇక్కడ స్థలాల కొనుగోలుకోసం పోటీ పడుతున్నారు. ఇక్కడ సొంత ఇళ్ళు, గెస్ట్ హౌస్లు, సొంత వ్యాపారాలు, లాడ్జిలు నెలకొల్పడానికి కొందరు ప్రణాళికలు వేసుకుంటున్నారు. కొందరైతే... శేష జీవితం దేవుని ప్రాంతంలో గడపాలని ఇక్కడ రూ.లక్షలు, రూ.కోట్లు కుమ్మరించడానికి సైతం ఎగబడుతున్నారు. ఇదే అవకాశంగా చేసుకొని రియల్ వ్యాపారులు రంగంలోకి దిగుతున్నారు. వాడపల్లి ప్రాంతంలో సొంత స్థలాన్ని సమకూర్చుకోవాలన్న యాత్రికుల ఆశలను అవకాశంగా చేసుకొని.. వారికి వలవిసురుతున్నారు. అడ్డగోలు వెంచర్లతో మాయచేసి, రూ.కోట్లు దండుకోవడానికి దళారి వ్యాపారులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ల్యాండ్ కన్వర్షన్ కాకుండానే, అనుమతి ఇంకా పూర్తిస్థా యిలో లభించకుండానే, కనీసం రుడా అనుమతులు.లభించకుండానే, ఇక్కడ దర్జాగా వెంచర్లులు వేస్తున్నారు. ఒకరిని చూసి, మరొకరు ఇక్కడ అక్రమ రియల్ ఎస్టేట్లు ఏర్పాటు చేస్తూ నిబంధనలను విరుద్ధంగా రోడ్లు వేసి బోర్డు పెట్టేసి, దర్జాగా వినియోగదారులకు వల వేస్తున్నారు. అన్ని అనుమతులూ ఉన్నట్టుగా పెద్ద బోర్డులు ఏర్పాటు చేస్తున్నా. పంచాయితీ, రెవెన్యూ, రుడా అధికారులు ఎవ్వరికీ పట్టడం లేదు. వీళ్ళని మామూళ్లతో ప్రసన్నం చేసుకున్న తర్వాతే... ఈ రియల్ అక్రమార్కులు తెరమీదకు వస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వస్తున్నాయి..ఈ మండలంలోని అధికారులు పట్టనట్లు వ్యవహరి స్తున్నట్లు ప్రచారం ఉంది. ఇప్పటివరకూ ఎటువంటి అనుమతులూ లేవు. అయినా అమ్మకానికి బోర్డులు పెట్టేశారు. ఇక్కడ చాలా లేఔట్లులో.. కనీసం 10శాతం సామాజిక స్థలం విడిచిపెట్టడం గాని, 40 అడుగుల రోడ్లు వేయడం గానీ, డ్రైన్, విద్యుత్ సౌఖ్యార్యాలు గాని వేసిన పరిస్థితి లేదు.

నోటీసులు జారీ చేశాం

ఎటువంటి పంచాయతీ అనుమతులు లేకుండా నిబంధనలు విరుద్ధంగా వేసిన లేఔట్లు వేసిన వారికి నోటీసులు జారీ చేశాం. ఈ స్థలాలకి పంచాయతీ అనుమతులు లేవు. పంచా యతీ అప్రూవల్ అవ్వదు. అంటూ ఫ్లెక్సీలు కూడా పెట్టాము. ఈ విషయాన్ని రాజమహేంద్రవరం రుడా అధికారులకు కూడా ఫిర్యాదు చేశాం. ఉన్నత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాం.

-అశోక్ కుమార్, వాడపల్లి, పంచాయతీ కార్యదర్శి

సారా రహిత సమాజానికి కృషి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్



నవోదయం పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

నవోదయం 2.0 కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తూ సారా రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. నవోదయం ద్వారా జిల్లాలో 8 మండలాల్లో 29 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా ప్రకటించారన్నారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు నవోదయం 2.0 కార్యక్రమాల అమలుపై జిల్లా స్థాయిలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే ముఖ్యమైన అంశాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కీలక చర్యలు పాలసీల ద్వారా గ్రామాల్లో నాటు సారా నిర్మూలన, ప్రజల ఆరోగ్య భద్రతకు, సామాజిక మార్పుకు కృషి చేయాలన్నారు. సారా తయారీ విక్రయ కేంద్రాలను గుర్తించి, దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై పిడి చట్టం కింద చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తు లకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు, ప్రచార రథాలు, స్ట్రీట్ ప్లేలు, పోస్టర్లు, పత్రికలు, స్వయం సహాయక సంఘాల ద్వారా మద్యం ముప్పు, దుష్ప్ర భావాలను వివరిస్తూ ప్రత్యామ్నాయ జీవనోపాదుల కొరకు విక్రయాల్లో ఉన్న కుటుంబాలకు బ్యాంకు రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఇతర ప్రభుత్వ పథకాల కల్పన, ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు ఇవ్వడం ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమిష్టిగా సారా రహిత గ్రామాలను, తీర్చిదిద్దాల న్నారు.ఇవన్నీ కలిపి నవోదయం 2.0 ద్వారా సారా రహిత గ్రామాల అభి వద్ధికి నూతనదారులు, ఆరోగ్యమైన భవిష్యత్తు ఏర్పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ వి.రేణుక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నవోదయం కార్యక్రమాల అమలు తీరు సాధించిన ప్రగతిని అధికారులకు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో ఆలమూరు, పి గన్నవరం, ఆత్రేయపురం మండలాల లో సుమారు 29 గ్రామాలను సారారహిత గ్రామాలుగా తీర్చి దిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రాహుల్ మీనా, డిఆర్ఒ కె.మాధవి, సాంఘిక సంక్షేమశాఖ సాధికార అధికారిని పి.జ్యోతిలక్ష్మిదేవి, డిఆర్‌డిఎ పీడీ గాంధీ, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ వి.ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలను పూర్తి చేయాలి

అమలాపురం రూరల్ : మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలను పూర్తి చేయించి ప్రజలందరకు రక్షిత మంచినీరు అందించాలని కోరుతూ ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపిటిసి సభ్యు లు మంగళవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. అయితే వీటిలో ఎక్కువ 75 శాతం పనులు పూర్తికాగా మరో కొన్ని ట్యాంకులు 50 శాతం పనులు పూర్తయ్యి మధ్యలో నిలిచిపోయాయని కలెక్టర్‌కు వివరించారు. ఇవి పూర్తి కాకపోవడం వల్ల ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారని, ఒకవైపు ఆక్వా చెరువులు, మరోవైపు ఓఎన్‌జిసి వంటి కార్యకలాపాల వల్ల మంచినీరు పూర్తిగా కలుషితం అయిపోయిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అందువల్ల ప్రతీ ఒక్కరు రక్షిత మంచినీటి మీదే ఆధారపడి ఉన్నారని, త్వరితగతిన ట్యాంక్ నిర్మాణాలు పూర్తి చేయించి ప్రజల ఎదుర్కొంటున్న మంచినీటి కష్టాలను తీర్చాలంటూ కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు.

గుంటూరు రణభేరి విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - అమలాపురం

గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్న యుటిఎఫ్ రణభేరి సదస్సుకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఉపాధ్యాయులు అంతా హాజరై విజయవంతం చేయాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్రకుమార్, ఎంటివిఎఎస్.సుబ్బారావు పిలుపునిచ్చారు. అమలాపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా సమావేశం నందు మాట్లాడుతూ పని ఒత్తిడి తగ్గించాలని, యాప్‌లు రద్దు చేయాలని, మూల్యాంకన విధానం సరలీకృతం చేయాలని, బోధనేతర పనులన్నీ రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఎలను వెంటనే విడుదల చేయాలని, ఐఆర్ 30 శాతం వెంటనే ప్రకటించాలని, పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ రణభేరి సద స్సుకు హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

శిథిలావస్థలో ఉన్న వంతెనలను పునర్నిర్మించాలి

ప్రజాశక్తి - కొత్తపేట

బ్రిటిష్ హయాంలో నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరడంతో వాటిని పునర్నిర్మించాలని కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు శాసనసభలో ప్రభుత్వానికి విన్నవించారు. బ్రిటిష్ కాలంలో ఐరన్ గడ్డర్లతో నిర్మించిన బ్రిడ్జిలు కావడం వాటిపై ఓఎన్‌జిసి భారీ వాహనాలు నిరంతరం తిరుగుతూ ఉండడం వల్ల ఆ వంతెనలు ఎప్పుడు కూలిపోతాయో తెలియని స్థితికి చేరాయని అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని కొత్తపేట గోగువారిపేట, బోడిపాలెం, ర్యాలి, ఈతకోట తదితర ప్రాంతాల్లో ఐరన్ గడ్డర్లతో నిర్మించిన వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వాటిని పునర్నిర్మించడానికి ఆర్‌అండ్‌బి శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బండారు కోరారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఎస్‌కెబిఆర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని మంగం రమ్య రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వడలి సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు ఇటీవల గొల్లల మామిడాడ హైస్కూల్లో జరిగాయన్నారు. రమ్యను కళాశాల పాలకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు నడింపల్లి సుబ్బరాజు, తాతా అవధాని, సభ్యులు అభినందించారు.



కేక్ కట్ చేస్తున్న యూనియన్ నాయకులు

బీమా పాలసీలపై జిఎస్‌టి తీసివేయడంపై హర్షం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బీమా పాలసీలపై జిఎస్‌టి తీసి వేయడంపై ఎఐఐ యూనియన్ డివిజనల్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం అమలాపురంలో అధ్యక్షులు సానబోయిన వీరభద్రరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన అధ్యక్షతన ఏజెంట్ మిత్రులందరికీ అభినందనలు తెలియజేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ మధు బాబు, మేనేజర్ క్లాస్-1 ఆఫీసర్స్ శేషగిరి, చక్రవర్తి, డిఒ రమేష్‌బాబు, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, ఎఐఐ యూనియన్ సెక్రటరీ గుమ్మలూరు వినాయకరావు, తదితరులు పాల్గొన్నారు.

మాంసం దుకాణదారులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మేక మాంసం దుకాణదారులకు బండారులంక గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చి తగు సూచనలు చేశారు. ఆరోగ్యవంతమైన, తాజా మేక మాంసాన్ని మాత్రమే విక్రయించాలని సూచించారు. ఆరోగ్య, పారిశుధ్య సూచనలు పాటించని దుకాణాలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

లోక కల్యాణ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



నగర పంచాయతీ లో వీధి వ్యాపారులతో సమావేశం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం వీధి వ్యాపారుల సంక్షేమానికి అమలు చేస్తున్న లోక కళ్యాణ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలాని నగర పంచాయతీ కమిషనర్ పి.రవి వర్మ సూచించారు. నగర పంచాయతీ కార్యాలయం నందు మంగళవారం మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఎస్.భాస్కర్ అధ్యక్షతన లోక కళ్యాణ్ మేళా బ్యాంకర్లు, వీధి వ్యాపారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రవి వర్మ వీధి వ్యాపారులనుద్దేశించి మాట్లాడుతూ నగర పంచాయతీ లో వెండింగ్ జోన్ లను గుర్తించి, వీధి వ్యాపారులంతా జోన్ పరిధిలోనే వ్యాపారం చేసుకునేందుకు చర్యలు చేపట్టడమే కాకుండా, గుర్తింపు పొందిన వ్యాపారులకు పిఎం స్వనిధి యోజన పథకంలో బ్యాంకర్ల ద్వారా అతి తక్కువ వడ్డీకే రుణాలు అందించే వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పది మంది విధి వ్యాపారులకు గుర్తింపు కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ బ్యాంక్ మేనేజర్ బి అచ్చిరాజు, ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ మోహన్, మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు, డిసిసి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రవితేజ, మెప్మా సిఒ దేవకీ దేవి, ఆర్‌పిలు, వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

మోడరన్‌లో దసరా ఉత్సవాలు



పాల్గొన్న విద్యార్థినులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణం ఎస్ఎంటిజిఎండి మోడరన్ హైస్కూల్లో మంగళవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను, పండగలు విశిష్టతను తెలియ జేసేలా ప్రతి ఏటా దసరా ఉత్సవాలు నిర్వహిస్తు న్నాని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జివి.రావు మాట్లాడుతూ స్త్రీ మూర్తి శక్తి స్వరూపిణి అని తెలియజెప్పే పండగ దసరా అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, హైస్కూల్ ఇన్‌ఛార్జి వై.రాజు, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

భాస్కరరావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండలం రామేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్‌గా ఎంపికైన దేశినీడి ఉదయ భాస్కర రావును పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షులు గొల్ల లతీష్ ఆధ్యతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సరెళ్ల ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నియోజక వర్గంలో శిదిలావస్థలో ఉన్న పలు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అసెంబ్లీ సమావేశంలో సుబ్బరాజు మాట్లాడుతూ ఎన్‌బిడి ఫేజ్-1 కింద ముమ్మిడివరం -కాట్రేనికోన వయా అయినాపురం రోడ్డుకు రూ.23.61 కోట్లు, మురమళ్ల-ఎదురు లంక వయా ఐ.పోలవరం రహదారి రూ.1.25 కోట్లు, కాకినాడ యానాం జాతీయ రహదారి నుంచి ద్రాక్షారామం రాష్ట్ర హైవే వయా జి వేమవరం - గొర్రిపూడి రహదారి నిర్మాణానికి రూ.10.44 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. అయితే ఈ రహదారుల్లో పెద్ద గోతులు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తక్షణమే నిధులు విడుదల చేయాలని సభ ద్వారా మంత్రిని కోరారు.

జలజీవన్ పనుల కోసం స్థల పరిశీలన



మ్యాపులను పరిశీలిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

జల్‌జీవన్‌మిషన్ ద్వారా రూ.1,650 కోట్లతో చేపట్టే పైప్‌లైన్ల ద్వారా తాగునీరు అందించే వాటర్ గ్రిడ్ పథకానికి సంబంధించి వాటర్ హెడ్‌వర్క్స్ శుద్ధి ప్లాంట్‌ను నిర్మించే స్థలాన్ని మంగళవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పరిశీలించారు. వసంతవాడ గ్రామంలో రెవెన్యూ అధికారులు ఎంపిక చేసిన ఒకచోట 10 ఎకరాలు, మరొకచోట తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో గల ప్రదేశాలను ఆయన పరిశీలన చేశారు. ఆయన స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా రికార్డులు, మ్యాపుల ఆధారంగా రెండు స్థలాల పూర్వపు, ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ పి.శ్రీకర్, ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సిహెచ్‌ఎన్‌వి.కృష్ణారెడ్డి, డిఇలు రవికుమార్, పద్మనాభం, తహశీల్దార్ రాజేశ్వరరావు, మెగా ఇంజినీరింగ్ మౌలిక సదుపాయాల కల్పన సంస్థ గుత్తేదారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

డ్రగ్స్ వద్దు బ్రో అంటూ యువత భవిష్యత్తు, మహిళల రక్షణ కోసం విద్యార్థి దశ నుండే ఉత్తమ విలువలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్ అన్నారు. కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం పోలీసు ఉన్నతాధికారులు విద్యార్థులకు వివరణాత్మక సందేశంతో అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో చైతన్య కలిగించడంతో పాటు మంచి పౌరులుగా ఎదగడానికి విలువైన సందేశం ఇచ్చారు.




వెంకటరాజును సన్మానిస్తున్న యువత

వాడపల్లి ఆలయ చైర్మన్ వెంకటరాజుకు సత్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా ముదునూరి వెంకటరాజు నియమితులయ్యారు. కొత్తపేట మండల టిడిపి యువత మంగళవారం ఆయన ఇంటి వద్ద మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే యాత్రికులకు మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



కరపత్రాన్ని అందజేస్తున్న ట్రాన్స్‌కో డిఇ శ్రీధర్

సోలార్‌తో బహుళ ప్రయోజనాలు

ప్రజాశక్తి - ఆలమూరు


సోలార్ విద్యుత్తుతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, వీటిని విని యోగదారులు అంతా గుర్తించి సోలార్ అధికంగా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌కో మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీధర్ సూచించారు. మండలంలోని జొన్నాడలో మంగళవారం వినియోగదారులకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించేందుకు కరపత్రాలను ఆయన పంపిణీ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, ఏఈ దుర్గాప్రసాద్, ఎల్ఐ కెవివిఎస్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ దేవస్థానంలో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు పాశర్లపూడికి చెందిన బొక్కా గంగాధర్‌రావు, లక్ష్మి దంపతులు మంగళవారం రూ 10,116 విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. ముందుగా దాతలు స్వామి వారిని దర్శించుకున్నారు. దాతలకు స్వామివారి చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు. ఆలయంలో దశమి నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు ధాన్యలక్ష్మి అలంకరణతో పూజలు నిర్వహించారు.

కార్టూ'నిజం'



నివాస ప్రాంతాల్లో బార్

పలుచోట్ల వైద్య శిబిరాల నిర్వహణ



వక్కలంక లో వైద్యసేవలలో పాల్గొన్న ఎంపిపి, సర్పంచ్‌లు



స్టాల్‌ను పరిశీలిస్తున్న విలసవిల్లి సర్పంచ్ ఊర్మిళదేవి



ముంగండ పంచాయతీలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరం

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా మంగళవారం పలుచోట్ల మహిళలకు వైద్యశిబిరాలు నిర్వహంచారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. మహిళలు **అంబాజీపేట:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. వక్కలంక సర్పంచ్ వాసంశెట్టి రేవతి అధ్యక్షతన ముక్కామల పిహెచ్‌సి ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య అవగాహనా సదస్సు నిర్వహించారు. అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో మాచవరం పంచాయతీలో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు అధ్యక్షతన వైద్య ఆరోగ్య అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, సర్పంచ్ శాంతాకుమారి, సిహెచ్ఒ బి.అప్పారావు, కిమ్స్ స్పెషలిస్టులు, కంటి వైద్య నిపుణులు, రాష్ట్ర శెట్టిబలిజ డైరెక్టర్ బొంతు పెదబాబు కొర్లపాటి గోపి, తదితరులు పాల్గొన్నారు. **పి.గన్నవరం:** నేటి సమాజంలో మహిళల ఆరోగ్యంగా ఉంటేనే ఇంటిల్లి పాదీ ఆరోగ్యంగా ఉంటుందని సర్పంచ్ కుసుమ చంద్రకళ అన్నారు. ముంగండ పంచాయతీలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య ఆరోగ్య అవగాహనా సదస్సుకు ఆమె అధ్యక్షతన వహించారు. నాగులంక పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ రియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోపౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు, ముక్కామల భారతి, వైస్ ప్రెసిడెంట్ వెర్రియ్య, పంచాయతీ కార్యదర్శి పిల్లిశ్రీనివాస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని సర్పంచ్ సలాది ఊర్మిళదేవి అన్నారు. విలసవిల్లి పంచాయతీ కార్యాలయంలో భీమనపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యాన సర్పంచ్ ఊర్మిళదేవి అధ్యక్షతన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ విష్ణు ప్రియ మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ పంచాయతీ కార్యదర్శి దంగేటి శివ ప్రసాద్, విఆర్ఒ కోటిపల్లి వెంకటరమణ, పిహెచ్‌సి సిబ్బంది అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆలమూరు:** మడికి శివారు మల్లవాని తోట, పెనికేరు గ్రామాల్లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ ఎన్,లక్ష్మీ స్నేహ, డాక్టర్ డి.సాయి కిషోర్, ఎఎంసి చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, నేతలు తదితరులు పాల్గొన్నారు **మామిడికుదురు:** పెదపట్నంలో జరిగిన వైద్య ఆరోగ్య సదస్సు కు సర్పంచ్ గుబ్బల దుర్గ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నగరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జాన్ లెవీ, ఎఎన్ఎంలు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ఓదురులో ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలోడాక్టర్ వి.లక్ష్మీ ప్రసన్న, సర్పంచ్ వింజుమళ్ళ విమల కుమారి, డివిజనల్ సూపర్ వైజర్ జి.కమల్ శేషు, కూటమి నాయకులు నాగిరెడ్డి సతీష్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** : రెడ్డిపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరాటం సూర్యభాస్కరరావు, వెంకటేశ్వర కళాశాల కరస్పాండెంట్. కెవిఆర్ఎన్.నరసింహారావు, పిఎసిఎస్ డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ కలుగుతుందని వీరవిల్లిపాలెం గ్రామ సర్పంచ్ సలాది బుచ్చిరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గాడిమొగ పంచాయతీ పెదవలసల మెయిన్‌రోడ్డు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు..యానం నియోజకవర్గం సావిత్రి నగర్ గ్రామానికి చెందిన మచ్చ లక్ష్మీ సత్యనారాయణ(21), అదే గ్రామానికి చెందిన పాలెపు కోసరాజు(20) ఈ ప్రమాదంలో మరణించారు. ప్రమాదంలో ఇర్లంగి మణి అనే మరో వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో తాళ్లరేవు సిహెచ్‌సికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కోరంగి ఎస్‌.ఐ. సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు అదుపు తప్పి పలువురికి గాయాలు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని తీపర్రు ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పై ఆర్‌టిసి బస్సు స్టీరింగ్ విరిగి బైకును బస్సు ఢీకొని పలువురికి గాయాలయ్యాయి. నరసాపురం నుండి నిడదవోలు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో బస్సు అదుపుతప్పి నిడదవోలు నుండి పెరవలి వైపు బైకుపై వస్తున్న కడింపాడుకు చెందిన సాలాది సత్యనారాయణను ఢీకొని రోడ్డు ప్రక్కన ఉన్న ఇంటి లోపలికి దూసుకుని వెళ్ళింది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన సత్యనారాయణను తణుకు యాపిల్ హాస్పిటల్‌కు తరలించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేద్దామని ఐడియల్ కార్యదర్శి డాక్టర్ అద్దాల పిలుపు నిచ్చారు. మంగళవారం ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఐడియల్ ఆధ్వర్యంలో 'ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు అడుగులు వేద్దాం – కాలుష్యాన్ని నిర్మూలిద్దాం' అనే అంశంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల టన్నుల ప్లాస్టిక్ వాడుతున్నారని, కుప్పలు తెప్పలుగా పడివున్న ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తే భవిష్యత్ తరాలు ఆనందంగా ఉంటాయని అన్నారు. ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఐవిఎల్.నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా జనపనార సంచులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని, ఐడియల్ సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తే చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

బుధవారం రాత్రి ఓజి సినిమా విడుదల సందర్భంగా అభిమానులు ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా సైలెన్సర్లు తీసి రోడ్లపై విచ్చలవిడిగా తిరిగితే చర్యలు తప్పవని పట్టణ సిఐ వీరబాబు హెచ్చరించారు. అమలాపురంలో ఫ్యాన్స్‌తో మంగళవారం తన కార్యాలయంలో సమావేశాన్ని సిఐ ఏర్పాటు చేశారు. దయచేసి ఎవరు విచ్చలవిడితనాన్ని ప్రదర్శించకుండా సినిమా వీక్షించాలని ఆయన కోరారు. ఈ విషయంలో ఫ్యాన్స్ తమకు సహకరించాలన్నారు. తప్పనిసరిగా తాము పోలీసులకు సహకరిస్తామని నాయకులు నల్లా చిట్టిబాబు, నల్లా నాయుడు, ఏడిద శ్రీను, సుదా చిన్నా, గుర్రాల కన్న, ఆర్ డి ఎస్ ప్రసాద్, ముద్రగడ తదితరులు హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితిలో డిజె బాక్సులు అనుమతించబోమని సిఐ స్పష్టం చేశారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

కొత్తపేట: పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల రోజున అభిమానులు మరియు ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలని రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్. విద్యాసాగర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో ఎస్.ఐ జి. సురేంద్ర పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణతో పేద విద్యార్థులకు నష్టం

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేయడంతో పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఎపిఎస్ఎస్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు నకుల రాణి అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక బుద్ధ విహార్ నందు ఆయన అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నాయకులు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రయివేటీకరణను సమావేశం తీవ్రంగా వ్యతిరేకించారు. సంఘ సర్వసభ్య సమావేశాన్ని అక్టోబర్ నెల రెండవ వారంలో నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఆర్గనైజ్ కార్యదర్శి సాధనాల సత్యనారాయణ, ఎం.రవి, బి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన పెంకుటిల్లు

ప్రజాశక్తి - సామర్లకోట

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సామర్లకోటలో పెంకుటిల్లు కుప్పకూలింది. ఆ ఇంటిలో నివసిస్తున్న కుటుంబానికి త్రుటిలో ప్రమాదం తప్పింది. బాధితులు, స్థానిక కౌన్సిలర్ నేతల హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణ పరిధిలోని 13వ వార్డులో ఎడ్ల కోటయ్య, ఎడ్ల నూకమణి, ఎడ్ల శ్రీను పెంకుటింటిలో నివాసం ఉంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా తడిసి పోయాయి. దీంతో సోమవారం రాత్రి కుటుంబంమంతా నిద్రకు సిద్ధమవుతుండగా ఇంటిపై కప్పుతో పాటు సగానికి పైగా ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో దంపతులు ఇంట్లోనే ఉండగా ఇంటి పైభాగం కూలుతున్నట్లు శబ్దం వినిపించడంతో కుటుంబికులు వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలను కాపాడుకున్నారు. అయితే తమకు ఇల్లు కట్టుకునే స్తోమత లేదని పాత ఇంట్లో ఉంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కుటుంబికులు కోరారు.

దసరా ఉత్సవాలకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి - అమలాపురం

దసరా నవరాత్రి ఉత్సవాల్లో అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆర్‌డిఒ కె. మాధవి అన్నారు. ఈ సందర్భంగా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉత్సవ కమిటీ పెద్దలు సమన్వయం వహించాలని సూచించారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నందు డివిజనల్ అధికారులు ఉత్సవ ప్రతినిధులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించి భద్రతాపరమైన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మతపరమైన, ఉద్యమ అవాంఛనీయ సంఘటనలు పునరావృతంకాకుండా బీటింగ్ చేపట్టాలని ఏడు వీధులలో ఏడు డ్రోన్ కెమెరాలను ఏర్పాటుచేసి స్థానిక గడియారపు స్తంభం వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్ కు డ్రోన్ల అనుసంధానం చేస్తూ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రధానంగా ఉత్సవాల నిర్వహించే ఏడు వీధులలో ఉత్సవ విగ్రహ ఊరేగింపులకు సంబంధించిన అడ్డంకులను కమిటీ పెద్దలు సూచిస్తే వాటిని అధికారులు ముందుగా తొలగిస్తారన్నారు. అమలాపురంలో విజయదశమి రోజున జరిపే చెడీ తాళింఖానా ఉత్సవాలు కోనసీమ ప్రాంతానికి చెందిన ప్రాచీన వేడుకలలో ఒకటని అన్నారు. ఈ ఉత్సవాలకు ట్రాఫిక్ ఆంక్షలు, భద్రతా చర్యలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆర్‌డిఒ అధికారులను ఆదేశించారు. పూర్తి శాంతి భద్రతల నడుమ శాంతి యుతంగా ఎటువంటి సంఘర్షణలకు తావు లేకుండా దసరా ఉత్సవాలు సజావుగా నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో సిఐలు పి.వీరబాబు, డి.ప్రశాంత్‌కుమార్, ఎస్‌ఐలు, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్, తహశీల్దార్ అశోక్ ప్రసాద్, ఉత్సవ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వైద్య ఖర్చులకు సాయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

స్థానిక మండల పరిధిలోని జనుపల్లి గ్రామానికి చెందిన జాన్ పాటి విజయ్‌కుమార్ వైద్య ఖర్చులకు అన్ని విధా ల సహాయం అందిస్తానన్లి కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.అల్లవరం మండలం గోడి గ్రామం లో అంబేద్కర్ గురుకుల కళాశాల నందు జూనియర్ ఇంటర్ బైపిసి చదువుతున్నాడని ఈ నెల 19న హాస్టల్ పై భాగంలో ఆరబెట్టిన బట్టలను తీసుకువచ్చే క్రమంలో కళ్ళు తిరిగి మేడ పై నుంచి కిందికి ప్రమాదవశాత్తు జారిపడ్డాడని అన్నారు. వెంటనే కళాశాల ప్రిన్సిపల్ నక్క శ్రీనివాసరావు, విజయ్ కుమార్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి తోటి ఉపాధ్యాయుల తో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రాథమిక వైద్య చికిత్స కొరకు తీసుకుని వెళ్ళగా అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి చాతి భాగంలో బాగా గాయం అయిందని వెంటనే మెరుగైన వైద్యం కొరకు కాకినాడ జిజిహెచ్ కు తీసుకుని వెళ్లాలని సిఫార్సు చేశారన్నారు. తల్లి దండ్రులు దగ్గరగా ఉంటుందని భావనతో స్థానిక కిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకుని వెళ్లారన్నారు. ఐసిఐసిఐ లాంబార్డ్ గ్రూపు ఇన్సూరెన్స్ జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలకు వర్తింపచేయడం జరిగిందని దీనిలో భాగంగా విజయ్ కుమార్‌కు రూ.50వేలు ఇన్సూరెన్స్ రూపంలో వైద్యం నిమిత్తం మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం కిమ్స్ ఆస్పత్రి నందు బాధితుడు విజయ్ కుమారు ఎన్‌టిఆర్ వైద్య సేవ పొందుతున్నాడన్నారు.విజయ్ కుమార్ కోలుకో వడానికి రెండు నెలలు సమయం పడుతుందని వైద్యులు ధ్రువీకరించారని కలెక్టర్ తెలిపారు.

అందరి భాగస్వామ్యంతో 'జస్టిస్ ఫర్ ఆల్'

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అందరి భాగస్వామ్యంతో సృజనాత్మక న్యాయ సేవలను అందించడమే జస్టిస్ ఫర్ ఆల్ త్రో ద లైన్స్ ఆఫ్ లీగల్ ఎయిడ్ అనే ఏకీకృత అంశంపై జాతీయ ఫోటోగ్రఫీ, ఆర్ట్ షో కేసు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాక్షిదారులకు న్యాయ సహాయక సేవల ద్వారా అందే సృజనాత్మక సేవలను విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లడమే జస్టిస్ ఫర్ ఆల్ కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు. దీనిలో భాగంగా ఆసక్తి కలిగి ఆయా రంగాలలో ప్రతిభావంతుల నుండి ఫోటోలు, పెయింటింగ్స్, స్కెచ్ పెయింట్స్, అలాగే ఒక నిమిషం గరిష్ట నివిడి గల షార్ట్ వీడియోలను స్వీకరిస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాల్గొను ఆసక్తి గలవారు అక్టోబర్ ఒకటో తేదీ గడువు లోపు తమ దరఖాస్తులను మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయం ముమ్మిడివరం వారికి అందజేయాలన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థకు అందిన ప్రతులను స్కానింగ్ చేసి జిల్లా న్యాయాధికారి సంస్థకు పంపుతామన్నారు. ఉత్తమ కతులను జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తామని మేజిస్ట్రేట్ తెలిపారు.



వేగాయమ్మపేటలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న మణిదీప్

ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రైతులు తొలకరి వరి చేలలో ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గించాలని మండల వ్యవసాయఅధికారి మణిదీప్ సూచించారు. వేగాయమ్మపేటలో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు అందరు తప్పనిసరిగా ఎరువులు వాడకం తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు. అవసరం మేరకు పురుగు మందులు, ఎరువులు వాడాలన్నారు. వరి కంకి నల్లి అనే సూక్ష్మ పురుగు, ఇది వరి మొక్కల ఆకుల పైపొరలను , పానికల్స్‌పై దాడి చేస్తోందన్నారు. ఆకు తొడుగులపై దాల్చిన చెక్క లేదా చాక్లెట్–గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయని అన్నారు. ఈ దశలో పురుగులు గింజలను తింటాయని, దీనితో పంట దిగు బడి తగ్గుతుందని అన్నారు. గింజలు వంకరగా మోపుబోతున్నట్లు ఆకారం మార్చు కుంటాయని అన్నారు. మొక్కలు నిర్జీవంగా మారతాయన్నారు. నిరోధక విధానాలు పంటలో నీటిని నింపడం ద్వారా పురుగులను పైకి వచ్చేటట్లు చేయడం సహజ శత్రువులను హానిచేయకుండా రసాయన నియంత్రణ కోసం హెక్సిథయాజాక్స్ సల్ఫర్ కాంపౌండ్లు వాడటం కెమికల్ కంట్రోల్‌లో రైతులందరూ నానో ఫెర్టిలైజర్ బయో ఫెర్టిలైజర్ వినియోగించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పాణింగపల్లిలో పొలం పిలుస్తోంది

కె.గంగవరం మండలం పాణింగపల్లి సత్యవాడ గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30 నాటికి రైతులందరూ ఈ పంట నమోదు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తప్పకుండా పూర్తి చేసుకోవాలని కోరారు. అలాగే ప్రస్తుతం వర్షాలు మరియు ఎండ ఉక్కపోత వాతావరణం కలిసి ఉన్న నేపథ్యంలో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నివారణ మేరకు నత్రజని ఎరువులు వేయటం ఆపి నీరు తీసి మళ్ళీ పెట్టుకుని ఆవు మూత్రాన్ని అయిదు మిల్లీలీటర్ చొప్పున లీటర్ నీటికి పిచికారీ చేసుకోవాలని తెలియ జేశారు. కార్యక్రమంలో పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల గోపాలం, సత్యవాడ సర్పంచ్ సలాది వెంకన్న, విఎఎలు సాయి శ్రీ, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

ఎఎన్‌ఎంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ఎఎన్‌ఎంపై దాడిచేసిన వారిని తక్షణం అరెస్ట్ చేయాలని మానవ హక్కుల వేదిక బృందం డిమాండ్ చేసింది. మలికిపురం మండలం పడమటిపాలెం పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఎఎన్‌ఎం కందికట్ల రత్నకుమారిపై జరిగిన దాడి విషయమై ఐదుగురు సభ్యుల మానవ హక్కుల వేదిక బృందం గ్రామంలో మంగళవారం నిజ నిర్ధారణ చేపట్టింది. దాడికి పాల్పడిన నిందితులు రేకపల్లి దొరబాబు, అడబాల వెంకట నాగ సత్యవతిలను అరెస్టు చేయడంలో పోలీసులు తాత్సారం చేస్తున్నారని అన్నారు. నిందితులకు స్థానిక జనసేన రాజకీయ నాయకుల అండదండలుండడమే దీనికి కారణమని వేదిక సభ్యులు ఆరోపించారు. అయితే ఇంతవరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదన్నారు. ఈ లోపు జనసేన నాయకులు, కార్యకర్తలు బాధితురాలే విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, దానితో చంటిబిడ్డ అస్వస్థతకు గురైందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వీరిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, జిల్లా అధ్యక్షులు ఎం.ఇక్బాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల శ్రీనివాసరావు, పెయ్యల సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి - మామిడికుదురు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సచివాలయ ఉద్యోగులు మంగళవారం నల్ల బ్యాడ్జీ లతో మామిడి కుదురు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఇంటింటా సర్వేలు, ఇతర పనుల నుంచి తమకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము తమ ఆత్మగౌరవాన్ని దిగజార్చు నిర్ణయాలు తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం పరమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విన్న వించారు.

ద్రాక్షారామం గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ గ్రామపంచాయతీ సాధరణ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన జడ్‌పిటిసి సభ్యుడు మేర్నీడి వెంకటేశ్వరరావుకు పాలకవర్గం నివాళులు అర్పించారు. సమావేశంలో పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, పంచాయితీ సిబ్బంది జీతాలు పెంచుటకు, పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు, డ్రైవర్లుకు, పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ చేయించుటకు, పంచాయతీ పరిధిలోని స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్పెషల్ శానిటేషన్ పనులు గ్రామ పరిధిలో చేయుటకు, గ్రామంలోని లేఔట్ ఒకట, రెండు, మూడు, నాలుగు లలో అవ సరమైన ఎలక్ట్రికల్ పనులు, పారిశుధ్య పనులు చేయుటకు పాలకవర్గం తీర్మానించారు.గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డిని కలిసిన రామారావు

ప్రజాశక్తి - అయినవిల్లి

వైసిపి రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీగా నియమితులు అయిన చెట్ల రామారావు మం గళవారం వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డిని, రాజోలు నియోజకవర్గం కో ఆర్డినేటర్, మాజీ మంత్రి వర్యులు గొల్లపల్లి సూర్యారావును మర్యాదపూర్వకంగా కలిశారు. గోలపాలపురం వారి క్యాంప్ ఆఫీస్‌లో జగ్గిరెడ్డిని సన్మానిం చారు. కార్యక్రమంలో మార్గాన్ని గంగాధరం,మండపేట నియోజకవర్గం పరిశీలకులు కతకంశెట్టి ఆదిత్య, మానేపల్లి గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఉంద్రాజవరపు దుర్గారావు, పి.గన్నవరం మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు కొండేటి సురేష్ బాబు, కె.జగన్నాథపురం తదితరులు పాల్గొన్నారు.



జగ్గిరెడ్డితో చెట్ల రామారావు తదితరులు

పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ, పెద్దాపురం

కార్మికులకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం చేసిన పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడలో ధర్నా జరిగింది. మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడారు. 8 గంటల పని విధానం కోసం 140 సంవత్సరాల క్రితమే కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమించిందన్నారు. ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇందుకోసం ఎందరో కార్మికులు ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. అందుకు ప్రతిఫలంగా వచ్చిన 8 గటల పని విధానం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతూ వస్తుందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం పని గంటలను పెంచుతూ 12 గంటల నుంచి 13 గంటల వరకూ కార్మికులతో పని చేయించుకోవచ్చని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయడం కార్మిక వర్గానికి ద్రోహం చేయడమేనని అన్నారు. పని గంటల పెంపుదల వల్ల తీవ్రమైన నిరుద్యోగ సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ పని గంటల పెంపుదల వల్ల మరింతగా నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా కార్మికులను రాత్రిపూట డ్యూటీ చేయించుకోవచ్చని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పగటి పూటే మహిళలకు రక్షణ లేకపోతే రాత్రిపూట రక్షణ ఎవరు కల్పిస్తారని నిలదీశారు. పని గంటల పెంచిన ప్రభుత్వం వేతనాలు ఎందుకు పెంచలేదన్నారు. 15 ఏళ్ళుగా కనీస వేతనాల సవరణ చేయని పాలకులు కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకు పని గంటలను పెంపుదల చేసిందన్నారు. తక్షణమే కనీస వేతనాల సవరణ చేసి కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక వర్గ ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్ఆర్‌యు నాయకులు సిహెచ్ వెంకట్రావు, శ్రీనివాస్, తలుపులమ్మ, శేఖర్, రాజు, శ్రీను, లక్ష్మి, జ్యోతి, దుర్గ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడారు. పని గంటల పెంపుదల దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, తక్షణమే అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పాండవ గిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వడ్డి సత్యనారాయణ, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు టిఎల్.పద్మ, నాయకులు పాల్గొన్నారు.

రేపు కెపాసిటీ బిల్డింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్థానిక నగర పంచాయతీ పరిధిలో డిఎల్‌ఎఫ్ ఫంక్షన్ హాల్ నందు గురువారం నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగే స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కెపాసిటీ బిల్డింగ్‌పై జరిగే అవగాహనా, శిక్షణా సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటరని కమిషనర్ రవివర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సును వాష్‌ఇన్‌స్టిట్యూట్, సహాస్ సంస్థల సౌజన్యంతో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సదస్సుకు కౌన్సిలర్లు కో ఆప్టేడ్ సభ్యులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

CHANGE OF NAME

I, **THANDRA SRIVALLI ALEKYA,** W/o. Thandra Raghu, D.No. 3-279/1, R.K. Apartment, 2nd Street, Kadiyam Savaram, Kadiyam Mandal, E.G.District, A.P., Pin: 533102, I have changed my name from **THANDRA ALEKYA** (Old Name) to **THANDRA SRIVALLI ALEKYA** (New Name). Hence forth Iam being called **THANDRA SRIVALLI ALEKYA,** W/o. Tandra Raghu, for all purpose.

CHANGE OF NAME

I, **THANDRA RAGHU,** S/o. Satyanarayana, D.No. 3-279/1, R.K. Apartment, 2nd Street, Kadiyam Savaram, Kadiyam Mandal, E.G.District, A.P., Pin: 533102, I have changed my name from **TANDRA RAGHU** (Old Name) to **THANDRA RAGHU** (New Name). Hence forth Iam being called **THANDRA RAGHU,** S/o. Satyanarayana, for all purpose.

CHANGE OF NAME

I, **BOBBILI SAI SRI DATTA,** S/o. B.Narasimha Rao, D.No. 44-12-24, Sri Dattasai Dasaradha Ramalayam Street, Annapurnamma peta, Rajamahendravaram, East Godavari District, A.P., I have changed my name from **B.V.V.L.N.S.R.A. SRI DATTA** (Old Name) to **BOBBILI SAI SRI DATTA** (New Name). Hence forth Iam being called **BOBBILI SAI SRI DATTA,** S/o. B.Narasimha Rao, for all purpose.

మహారాజశ్రీ రాష్ట్ర వినియోగదారులు వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ వారి ముందు
F.A. NO. 712 OF 2024

బిట్వీన్ :
M/s. Pur Energy Private Ltd ... Appellant
AND
Harshith Prakash Chand Jain @ 2 others .... Respondents

R3 : Satyadeva E-Scooters, Rep by its Proprietor, D.No. 6-232, Atchempeta Junction, Kakinada - 533005.

పై నెంబరు అప్పీలు ప్రతివాది నెం. రెస్పాండెంట్–3 పై రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ వారి ఎదుట హాజరు నిమిత్తం ది. 03-11-2025 వాయిదా అయివున్నది. కావున పై ప్రతివాది Satyadeva E-Scooters, R3 ది. 03-11-2025 ఉదయం 10-15 ని॥లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొన వలయును. లేనియెడల వాది పై పరోక్షమున తీర్మానింప బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ రాష్ట్ర వినియోగదారులు వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ ఉత్తర్వులననుసరించి)

D.Sri Ram Pavan Kumar
Advocate,
40-5/4-2/3A, RK Enclave,
Labbipet, Vijayawada- 520010
CHR Legal Associates.
Cell : 9492941223.

IN THE COURT OF HONOURABLE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: RAJAMAHENDRAVARAM
O.S NO: 522 /2023

Between:
State Bank of India, Innespeta Branch, Rajahmundry Rep. by its Manager ***...Plaintiff***
VS
Dasupathri Talupulamma ***...Defendant***

SUMMONS

To:
Dasupathri Talupulamma, W/O Muramulla Srinivas, Hindu, Aged 44 years, D.NO: 73-12-13/3, Narayana Puram, Behind Vambay Colony, RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs. 8,58,041/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to **06-10-2025** for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

IN THE COURT OF HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: KOTHAPETA
O.S NO: 62 /2023

Between:
State Bank of India, Kothapeta Branch, Kothapeta, Rep. by its Manager. ***...Plaintiff***
VS
Koram Veera Venkata Sai Kumar. ***...Defendant***

SUMMONS

To:
Koram Veera Venkata Sai Kumar, S/O Venkata Ramana, Hindu, Aged 31 Years, D.NO: 16-190/2, Saladi Swami Naidu Street, KOTHAPETA - 533223.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount Rs 2,66,865/- together with subsequent interest and other reliefs. The above suit stand posted to **15-10-2025** for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

ప్రకటన

మహారాజశ్రీ కాకినాడ IV అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 465/2025

Between:
పలుకూరి సత్యానంద మూర్తి ...వాది
మరియు
దిండి సాయిబాబా ...ప్రతివాది

To,
The Defendant:
Dindi Saibaba, S/o. Venkata Ramayya, D.No. 63-7-7/10, Sri Sai Nilayam, Dwaraka Nagar, Suryarao Peta, Kakinada, Kakinada District.

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. వాది గారు తనకు మీ వద్ద నుండి రావలసిన తనఖా బాకీ వసూలు నిమిత్తం పై దావా వేసి ఉన్నందున మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్నను **ది.వి. 10-10-2025 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు గాని మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై సదరు అభ్యంతరములను తెలియచేసు కొనవలసినదిగా తెలియజేయడమైనది. అట్లు హాజరు కాని ఎడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడునను.

జె.ఆర్.వి.యస్.వి. సాగర్
వాది గారి అడ్వకేట్
కాకినాడ.
ది.23-09-2025 కాకినాడ, సెల్: 9949228605

మహారాజశ్రీ 3వ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, విశాఖపట్నం
O.S. No. 283/2025

Between:
Mallidi Narendra Reddy ***...Plaintiff***
AND

Defendant No-1: Smt. Seepana Hymavathi, W/o. late Jagan Mohan Rao, Hindu, aged 48 years, R/o. Kalyan Residency, Door No. 6-17-1/1, Backside of Dancing Temple Park, Opp: Kotipalli Bus Stand, Rajamahendravaram.

Defendant No-2: Seepana Manasa, D/o. late Jagan Mohan Rao, Hindu, aged 26 years, R/o. Kalyan Residency, Door No. 6-17-1/1, Backside of Dancing Temple Park, Opp: Kotipalli Bus Stand, Rajamahendravaram.

Defendant No-3: Seepana Hima Kalyan, S/o. late Jagan Mohan Rao, Hindu, aged 24 years, R/o. Kalyan Residency, Door No. 6-17-1/1, Backside of Dancing Temple Park, Opp: Kotipalli Bus Stand, Rajamahendravaram.

పై నెంబరు దావాలో 1, 2, 3 డిఫెండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 15-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

P.Yegni Kumar
P.Suryanarayana, Advocates
విశాఖపట్నం Visakhapatnam
23-9-2025 Cell: 9701695330

NOTICE
In the Court of the 13th Additional District Judge, East Godavari District, Ramachandrapuram
A.S. No. 34/2025

Between:
Yendru Sridhar ***...Appellant***
AND
Dommeti Srinivasu ***...Respondent***

To:
Dommeti Srinivasu, S/o. Bheema Raju, age 54 yrs, Hindu, Cultivation and Pvt. Employee, resident of Door No. 1-128, Velampalem Village, Ramachandrapuram Mandal, Ramachandrapuram JCJC Limits.

Please take notice that the above -named Appellant has filed the above Appeal for the reliefs mentioned therein., against you and that the said Appeal stands posted to **25-09-2025** for your Court referred above. Otherwise the above case will be decided exparte.

(By Order of the Court)

Tantravahi Subba Rao
R.V.G.Subba Rao (Mani Babu)
Advocates for Appellant
Dt.10-09-2025 Ramachandrapuram
E.G.Dist Cell: 9948019388

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ విజయవాడ
ఫస్ట్ అప్పీలు నెం.444/2025
(సి.సి నెం. 104/2022)

బిట్వీన్
కొలుసు నాగరాజు
అప్పీలెంటు/ కంప్లైయినెంట్
మరియు

1. ఎం/ఎస్. రాష్‌ఫిన్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చనుమోలు కృష్ణారావు, గవర్నరుపేట, విజయవాడ
2. శ్రీ రామయ్య వేణు, మేనేజింగ్ డైరెక్టర్, రాకి ఎవెన్యూస్ (ప్రైవేట్) లిమిటెడ్, మాజీ డైరెక్టర్, ఎం/ఎస్ రాష్‌ఫిన్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, రాజమండ్రి

...రెస్పాండెంట్‌లు/ఆపోజిట్ పార్టీలు

టు,
శ్రీ రామయ్య వేణు, మేనేజింగ్ డైరెక్టర్,
రాకి ఎవెన్యూస్ (ప్రైవేట్) లిమిటెడ్
మాజీ డైరెక్టర్, ఎం/ఎస్. రాష్‌ఫిన్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.28, 73-22-4ఎ,
బలరామకృష్ణంరాజునగర్, అనాల వెంకట అప్పారావు రోడ్డు,
గెయిల్ ఆఫీస్ వెనుక, రాజమండ్రి -533103,
తూర్పు గోదావరి జిల్లా

పై నెంబర్ అప్పీలులో 2వ రెస్పాండెంట్ /ఆపోజిట్ పార్టీకు నోటీసు నిమిత్తమై ది. 27.10.2025 న వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కమీషన్ వారి ఎదుట ఉదయం 10.30 గం.ల కు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరుచుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున మీపై వ్యతిరేకంగా తీర్మానించబడును.

(శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 27.10.2025

కొలుసు నాగరాజు
అప్పీలెంట్ ఇన్ పర్సన్
విజయవాడ
సెల్: 9642996425

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P. 92/2013, O.S. 27/2005

Between:
సంకు ఏడుకొండలు **-పిటీషనరు**
AND
పేరాబత్తుల చంద్రావతి, వగైరా **-రెస్పాండెంట్లు**

To:
1. పేరాబత్తుల చంద్రావతి, W/o. కృష్ణమూర్తి, తొండవరం గ్రామం, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2. నందెపు లక్ష్మీ సత్యవతి, W/o. రామకృష్ణ, సావరం అమలాపురం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
5. తోట లక్ష్మీ శకుంతల, W/o. రామస్వామి నాయుడు, తొండవరం గ్రామం, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

***-1, 2, 5* రెస్పాండెంట్లు**

యీ నెంబరు E.P. Proceedings లో 1, 2, 5 రెస్పాండెంట్లుకు ఆర్డరు 21, రూలు 54 సిపిసి నోటీసు పేపరు ప్రకటన ద్వారా అమలు జరుపవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు యిచ్చినందున సదరు 1, 2 మరియు 5 రెస్పాండెంట్లు **ది. 26-9-2025 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పైన తెలిపిన వారి కోర్టులో హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

నల్లా ప్రభాకర్
నల్లా సురేష్
పిటీషనరు తరపు న్యాయవాదులు
అమలాపురం అమలాపురం
22-9-2025 సెల్: 9491190659

ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి, పెద్దాపురం
Case Number: G.W.O.P 102/2025

సాగి సత్యనారాయణ ***...పిటిషనర్***

నా క్లయింట్ సాగి సత్యనారాయణ, S/o. శేషారావు, ఎర్రవరం గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా అను వారి కుమారుడు 1. సాగి బుల్లబ్బాయి, S/o. సత్యనారాయణ, 2. కోడలు సాగి లావణ్య, W/o. బుల్లబ్బాయి, 3. మనుమరాలు సాగి హర్షిత దేవి, D/o. బుల్లబ్బాయి, అనువారు ది: 05-02-2025 తేదీన తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. సదరు మేడ్చల్ పోలీస్ వారు Cr No: 10/25 గా కేసు నమోదు చేసి ఉన్నారు. సదరు కుటుంబ సభ్యులలో మా మనుమడు సాగి సిద్దేశ్వర్, S/o. బుల్లబ్బాయి (లేటు) మాత్రమే జీవించి ఉన్నాడు. సదరు సాగి సిద్దేశ్వర్ S/o. బుల్లబ్బాయి (లేటు) మైనర్ అయి ఉన్నందున అతనికి సంబంధించిన యావత్ లావాదేవీలు కొనసా గించేందుకు గార్డెనుగా వ్యవహరిం చేందుకుగాను మా క్లయింట్ సాగి సత్యనారాయణ పెద్దాపురం 7వ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు నందు G.W.O.P. 102/2025 నంబర్ కేసు నమోదు చేసుకుని ఉన్నారు. సదరు జడ్జి వారి ఆదేశాల మేరకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్న **ది: 24-09-2025వ తేదీ ఉదయం గం॥ 10-30 నిమిషాలకు** సదరు కోర్టు నందు స్వయంగా కానీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై తెలియజేయ వలసిందిగా ఆదేశించి ఉన్నారు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ పై)

వేగి భద్రం, అడ్వకేట్
పెద్దాపురం, 9492389263